# మడుసుడు కోసం

గం అర్బరు సూశారూ మీరెవరైనా? ఉహూ—నే గూడా పట్నం అర్బరులో సిలకను కలుసుకునేదాకా రంగం సూడ్నేలా! సిలకను సూడం గానే రంగం తప్పకెళ్ళాలనుకున్నా—ఉంకోళ్ళెవరూ వొద్దనుకున్నా.

సిలకను సూడంగానే ఆయిడను సిలక అందామనిపిచ్చింది. ఆకుపచ్చ సీరా-ఎర్రని, మందార పువ్వంత ఎర్రని రెవికా కట్టుకుని గాగువేలో నుంసున్న ఆయిడ్ను సూడంగానే సిలకని పేరెట్టా. ఆయిడ నగలు మాత్రాం ఇమిటేసనువైతే నాకేం?....తరువాత తర్వాత ఆయిడ బొటన యేళ్ళమీద గూడా ఎర్రని రంగే అని కనుక్కున్నా.

పొరపాట్లేం పడోకు. అటాత్తుగా యీ రంగం పయాణంలో ఏర్తోనూ ఏం చంబందం పెట్టుకుందామనుకోలేదు. అదీ గాకుండా నా పక్కనున్నాయన ఓ పాదిరీ-నల్లపాదరీయే అనుకో-పాదిరీ పాదిరేనే.

ఆ బాపతూ యీ బాపతూ మడుసులు సాలమందెక్కారు. నేమాత్రం మా లెప్టెనెంటు కాడల్లీగా పోతుండా.

ఐనా ఆయిడ్ని సూత్తే పెపంచం గిర్రుమంటాది. పట్నంలో ఆయిడ కేమీ గిట్టుబాటు కాలేదంట. ఎంసేతో, పట్నం రంగానికి తీసిపోతుందా .... ఏమో! "ఉహూ! పట్నంలో నాకేం జయం కలగలే" అంది ఆయిడ-కాంచన మాల గర్వాం సూపిత్తూ. కాని మా నావమీద మాత్రం ఆయిడ్ని దేవతల్లే సూశారు. ఆయిడా పొట్టి లంగాలే తొడిగేది. ఆయిడ శర్మం గూడా ఆయిడ కంఠమల్లె తేనె తీపి వోస్తూంది. "భగవంతుడు బూంపైకి పంపింశాడురా గన్నరు గురవాయి!" అంటూ లమ్డికె లచ్చన్న యీపుమీద తట్టాడు.

"నువ్వెక్కడ్నుండి వచ్చావురా?" అన్నాను.

"మా క్యాప్టెను రంగంలో ఉండాడురా, యుద్ధమైందిగాదు ! ఆయన పెళ్ళాన్ని తీసుకుపోతుండా !" అన్నాడాడు. "కొన్నాళ్ళు యీ గుంటమీద కన్నేసి రంగంలోనే ఉంటాన్రా" అన్నాడు గూడా లష్మీకెగాడు.

కన్నేసి కాపలా కాత్తాడా? నాతో ఇదివొరకే అందాయిడ....ఆయిడ్ని సూట్టానికి ఆయిడ మడిసి రంగంలో ఆజరౌతాడని ఆయిడ సెప్పింది నాకు. ఈఁడికెందుకూ సెప్పటం యీడిమొగం! ఈ మూడు రోజుల పెయాణపు ముచ్చటే ఆయిడితో, ఆ తర్వాత ఆ కలకాఖరు. ఆ తర్వోత ఆయిడ్ని ఆయిడ మగోడొచ్చి తీసుకుపోతాడు.

అదేందో యీ నావలమీద పెయాణం చేత్తోంటే ఒంటరిగా ఉండ టానికి యీల్లేదు. ఎవరో ఓరు పక్కనుంటారు. ఈసారి పెయాణంలో యీ పాదిరీ వుండాడు. ఆయినా మంచోడులే. "నేనున్నా నీకేం అడ్డంరానులే నీ ఇట్టం వొచ్చినట్లుండొచ్చు"పోవచ్చన్నాడు. నయమే! "పొద్దున్నే మాత్రం పెందరాడి లేత్తూంటాను. నీకేం కట్టంలేదుగా" అన్నాడు.

"నువు లేవటం నాకు తెలిత్తేగా?" అని నవ్వాను.

"నువ్వెప్పుడైనా రంగం ఆర్బరు సూశావా? రంగు వొంటి చీరంగం ఉంకోటిలేదు - మాటొరస కంటున్నా, నీతో కూడా ఓ ఆయిడుండాలే, ఏమయిందీ?" అన్నాడు పాదిరీ.

"నిజంసార్! ఆయిడ కూడా రంగమే పోతుండది. నా మనసులో ఆయిడ్నప్పుడే సిలకని పేరెట్టి పిలిశా కూడా" అన్నాను.

"పాపం! సిలకా? పోయినకొద్దీ ఆయిడింకా కానొత్తుంది కామోసు?" అన్నాడు.

"అవును సార్! కామోసు!" అన్నాను. ఈ తడవ నేన్నవ్వలా.

"ఊఁ?" అన్నాడు. నేనన్నదాన్లో అర్థమేంటో అని అనుమాన పడ్డట్టుంది. 'ఉస్సూ' అని నిట్టూర్పు ఇడిశాడు. పోయిన యవ్వనం తలుసు కుంటున్నాడు కామోసు.

"రంగం మంచిదే. అక్కడే ఉండిపోతాను" అన్నాడు.

నేనట్టుగా ఇదివరకు రంగం యెళ్ళలానేను. పోంగానే ఏమౌతుందో ఏం సెప్పనూ?

సిలక మాత్రం లక్ష్మికె గాడికి రెండు మూడుసార్లు బీగ్గిచ్చింది, నిజమే. సూసినోళ్ళంతా మోజుపడుతుంటారు. ఓ వ్యాపారకుడు పెదిమరంగులు రంగంలో అమ్మటానికి పోతుంటానని సెప్పాడు.

"ఆ రంగు ఎప్పటికీ పోదు" అన్నాడు.

"నాన్సెన్సు! అన్ని రంగులూ మాసిపోతాయి" అన్నది సిలక.

"పరీచ్చించి సూడు" అన్నాడు వ్యాపారకుడు.

"సూత్తాను సూడు" అంటూ ఆయిన ఆ పెదిమ రంగును పూశేసుకుంది. కొరికేసిన బొమ్మ జేముడు పండల్లే వుందిరా ఆయిన పెదిమలు!

"ఊ పూసుకున్నాను" అంది సిలక.

"ఆ! నన్ను ముద్దెట్టుకు సూడు. మాయకుండా వుంటదో లేదో" అన్నాడు వ్యాపారకుడు- శమత్కారిరా!"

అంతా నవ్వారు. అంతటితో ఆయిన పట్నంలో గిట్టక రంగం పోతుందదని అందరికీ తెలిసిపోయింది.

"తెలీకడుగుతానూ, ఈయిడకి నిజంగా పట్నంలో ఎందుకు గిట్ట లేదురా?" అన్నాడు లక్ష్మికె లచ్చన్న.

"ఆఁ! ఆడికీ రంగమంటే తెలీదు."

సివరకి మా అందరికీ తెలిసింది. అదో! అదే రంగం అర్చరు. సీకటి గుడిసెలో ఆముదపు దీపం ఎలిగించగానే వున్నట్లు. ఇదిరా రంగం. వారెవా! నిషా పుట్టిత్తుందిరా.

ఏం తమాసా లుండాయి రా రంగంలో— అంతా రంగే. అన్ని రకాలోళ్ళూ రంగు అంగులతోనే ఉండారు. నీగ్రో గాళ్ళగ్గూడా ఇక్కడుండేటప్పటికి ఒకిదమైన కళొచ్చింది. ఆ పాదిరిగాడు సూడు, నావ దిగంగానే ఆడి మొగాన యెంత యికాసం వొచ్చిందో సూడు—

సిలకను సూద్దామంటే ఏదీ? ఎక్కడా కనిపించలా! యీ రంగం అర్బరు విషాలో దాని జాడ కొత్త వొదులుకున్నానా యేంటి? అడు! ఆ లఛ్మికె గాడు! ఆడు గూడా దానిమీద ఓ కన్నేసి కనిపెట్టుకుంటా నన్నాడుగా! ఆ, అడుగో! ఆడూ ఎతుకుతుండాడు. యాడకెళ్ళిందీ? ఆఁ! అదుగో!

అదుగో సిలక, అక్కడ యీరికో టెలిపోను మాటాడుతోంది. కళ్ళంబడి నీళ్ళొత్తున్నాయ్యే. దగ్గర కెళ్ళాను. "మీ మగోడు రాలేదా ఏంది?" అన్నాను.

"రాట్ట. ఆడుండే కాడికీ యీడకీ సాలా దూరమంట" అన్నది.

ఆడుండేకాడికీ యీడకీ ఏడుమైళ్ళే దూరమని ఈవరకే యిన్నాను. రాట్ట! ఏం మొగుడో?....నిజమేనా?

"ఓయి! ఏంటయిందేం?" అని అడిగాడు లఛ్మికె లచ్చన్న-నా కంట పట్టా అట్టొంకర్లు తిరుగుతా.

"ఏంలేదు పద!" అంటూ యీదుల్లో తమాసాలు సూట్టానికి పోయాం.

ఏడైనా దుకాణం పోయి అమర్తాంజనం కొనాలి.

కొంతదూరం పోయాక ఎందుకో యనక్కు తిరిగా, మా వంకకే వత్తోంది సిలక. "సూడ్రా!" అన్నాను.

"మడిసి కావాలో యాందోన్రా!" అన్నాడు లఛ్మికె.